సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 13 జులై 2024 | పేజీలు 10

## గడువులోపు స్మార్ట్ సిటీ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్మార్ట్ సిటీ నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేసి గడువు లోపు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్‌సిటీ ఆఫ్ చైర్మన్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు స్మార్ట్ సిటీ బోర్డ్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి స్మార్ట్ సిటీ నిర్మాణానికి సంబంధించిన వివిధ రకాల పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మైదానంలోని ఇండోర్ స్టేడియంకు సంబంధించిన పనులను ఆగస్టు 15 లోపు పూర్తి చేయాలని తెలిపారు. గొల్లవాని గుంటలోని క్రికెట్ స్టేడియం పనులను రెండు నెలల లోపు పూర్తిచేయాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ఏజన్సీతో మాట్లాడి వైజాగ్, కాకినాడ ప్రాజెక్టుల కన్నా ఎక్కువ సౌకర్యాలు ఉండేలాగా చూడాలని తెలిపారు. సోలార్ పవర్ ప్రాజెక్ట్ ప్రత్యేక నివేదిక ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కొరకు ప్రతిపాదనలు పంపాలని కమిషనర్‌కు సూచించారు. తిరుపతి స్మార్ట్‌సిటీ నిర్మాణానికి సంబంధించిన పురోగతిలో ఉన్న పనులు, స్మార్ట్ సిటీ నిధులు, మంజూరు కాబడిన పనుల వివరములను మున్సిపల్ కమిషనర్ అతిది సింగ్ కలెక్టర్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేసారు. ఈ సమావేశంలో ఎస్ ఈ మోహన్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ వి.ఆర్. చంద్ర మౌళి, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## తిరుమలలో
## షాపింగ్ కాంప్లెక్స్, ఆర్‌బీసీ ప్రాంతాల తనిఖీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని వరాహస్వామి విశ్రాంతి భవనం, ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్‌లలోని దుకాణాలను అధికారులతో కలిసి ఈఓ శ్యామలరావు శుక్రవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా షాపుల లైసెన్స్‌లు, సంబంధిత ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. షాపింగ్ కాంప్లెక్స్‌వరండాలో సరకులను నిల్వ ఉంచి భక్తుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న దుకాణదారులను, షాపింగ్ కాంప్లెక్స్ చుట్టుపక్కల అనధికారిక తట్టలు, హాకర్లను హెచ్చరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈఓ మాట్లాడుతూ యాత్రికులు తిరిగేందుకు వీలులేకుండా దుకాణదారులు సరుకులు ఉంచారని, అలా కాకుండా పరిశుభ్రతతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో యాత్రికులు షాపింగ్ చేసే విధంగా షాపింగ్ కాంప్లెక్స్‌ను తీర్చిదిద్దాలనే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. త్వరలో అనధికారిక తట్టలు, హాకర్ల లైసెన్సులను తనిఖీ చేసి ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గోకులంలోని సమావేశ మందిరంలో జేఈఓ వీరబ్రహ్మంతో కలిసి టీటీడీ రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలపై ఈఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఎస్టేట్స్ అధికారి విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి మల్లిఖార్జున, ఏఈఓ చౌదరి పాల్గొన్నారు.



## చిత్తూరు రైల్వేస్టేషన్‌ను
# మోడ్రన్ స్టేషన్‌గా ఆధునీకరిస్తున్నాం

**కమర్షియల్ మార్గాల ద్వారా రైల్వేస్టేషన్‌కు ఆదాయాన్ని పెంచుతాం**

**చిత్తూరులో అన్ని రైళ్లు ఆగేవిధంగా చర్యలు తీసుకుంటా**

**జర్నలిస్టులకు రాయితీలు ఇప్పించేందుకు ప్రయత్నిస్తా**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 12 కోట్ల రూపాయలతో చిత్తూరు రైల్వే స్టేషన్‌ను మోడ్రన్ స్టేషన్‌గా తీర్చు దిద్దుతున్నట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అంతేకాకుండా చిత్తూరు రైల్వేస్టేషన్‌లో రైళ్ళన్నీ ఆగేవిధంగా చర్యలు చేపడతానన్నారు. శుక్రవారం చిత్తూరులోని రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అంతకుముందు రైల్వే స్టేషన్ విచ్చేసిన చిత్తూరు ఎంపీకి రైల్వే అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.అనంతరం చిత్తూరు రైల్వే స్టేషన్ పరిసరాలను ప్రసాదరావు క్షుణ్ణంగా పరిశీలించారు. తర్వాత రైల్వే స్టేషన్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశమై రైల్వే స్టేషన్ సామర్థ్యాన్ని, సమస్యలను, రైళ్ల రాకపోకల గురించి ఆయన ఆరా తీశారు. అధికారులు రైల్వే స్టేషన్ స్థితిగతుల గురించి ఎంపీకి తెలియజేశారు. రైల్వే సమస్యలు, జరుగుతున్న పనుల వివరాలు, అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధంచేసి, తనకు పంపాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు అధికారులకు సూచించారు. స్టేషన్ వెలుపలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు ఉన్నత ప్రమాణాలతో చిత్తూరు రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతామన్నారు. చిత్తూరు మార్గాన 37రైళ్లు రాకపోకలు

మిగతా 2లో

## త్రివేణి మెడికల్ ఏజెన్సీలో షార్ట్ సర్క్యూట్

**దాదాపుగా రూ.50 లక్షల పైగా ఆస్తి నష్టం**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని కోట కొమ్మల వీధి త్రివేణి మెడికల్ ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీ నందు శుక్రవారం తెల్లవారు జామున 4గంటలకు పక్కనున్న ట్రాన్స్ఫార్మర్ పేలడంతో, త్రివేణి మెడికల్ ఏజెన్సీలో షార్ట్‌సర్క్యూట్ కావడంతో అగ్ని ప్రమాదం సంభవించింది, స్థానికులు గమనించి అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను కొంతమేర అదుపు చేశారు. దీంతో మెడికల్ ఏజెన్సీలో ఉన్న ఫర్నిచర్స్, మెడిసిన్స్, కంప్యూటర్స్, లాకర్‌లో ఉన్న రూ.5లక్షల నగదు కాలి బూడిదయ్యాయి. దీంతో సుమారు రూ.50 లక్షలకు పైగా ఆస్తి నష్టం నష్టం వాటిల్లిందని ప్రొప్రైటర్ శివ కుమార్ తెలిపారు.




## ద్విచక్ర వాహనాలు ఢీ...
## ఇద్దరు మృతి

**ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన నెత్తకుప్పం సమీపంలోని జగనన్న కాలనీ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది.**



8లో

## ఐటీ హబ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా తిరుపతి నిలుస్తుంది

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఐటీహబ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా తిరుపతి నిలుస్తుందని, అందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బెంగళూరు, చెన్నై నగరాలకు మధ్యలో తిరుపతి ఉండటంతో ఐటి రంగం అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. టీకాఫ్ ఆధ్వర్యంలో విజన్ ఐటీటెక్ సమ్మెట్ శుక్రవారం సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్ జరిగింది. ఈ సమ్మెట్‌లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. తిరుపతి విద్యాకేంద్రంగా ఉండటమే కాకత్రి, ఫైవ్ స్టార్ హెూటల్స్ ఉండటంతో పాటు ఆధునిక వసతులతో బస్టాండ్ ఏర్పాటు కానుందని, రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రేణిగుంట విమాశ్రయం ఉండటంతో ఐటి పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూలంగా ఉందని చెప్పారు. ఐటి పరిశ్రమలకు వెంటనే అనుమతులు ఇప్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తిరుపతిని ఐటీతో పాటు అన్ని రంగాల్లో

మిగతా 2లో



## చిత్తూరు రైల్వే స్టేషన్‌ను మోడ్రన్ స్టేషన్‌గా ఆధునికరిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

సాగిస్తున్నాయన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఆరు రైళు చిత్తూరు రైల్వే స్టేషన్లో ఆగడం లేదని, మిగతా రైళ్ళన్నీ నిలుస్తున్నాయని చెప్పారు. వాటిని కూడా చిత్తూరులో నిలిపే విధంగా రైల్వే శాఖ అధికారులకు తాను వినతి పత్రాన్ని ఇస్తానన్నారు. కమర్షియల్ మార్గం ద్వారా చిత్తూరు రైల్వే స్టేషన్‌కు ఆదాయాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తానన్నారు. తద్వారా చిత్తూరు రైల్వే స్టేషన్ ప్రగతి పథంలో దూసుకేళ్లేందుకు వీలవుతుందన్నారు. తమకు రైల్వే ప్రయాణ విషయంలో రాయితీని కల్పించాలని చిత్తూరు ఎంపీని పాత్రికేయులు కోరగా, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు సంబంధించి రాయితీ విషయాన్ని రైల్వేశాఖ ఉన్నత అధికారులతో చర్చించి, రాయితీ ఇప్పించేందుకు ప్రయత్నిస్తాను అన్నారు.

## చెట్టేపల్లి విద్యార్థిని ట్రిబుల్ ఐటీకి ఎంపిక



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనికెర గ్రామానికి చెందిన పేదింటి రైతు బిడ్డ ఎం.శాలిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేట్టేపల్లి పాఠశాలలో 10వ తరగతి చదివి 568 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఒంగోలు ట్రిబుల్ ఐటీలో స్థానం సంపాదించుకొంది తండ్రి ఎం.మునిరత్నం, తల్లి భాగ్యమ్మ పిల్లలను ఎంతో బాధ్యతగా చదివించి పాఠశాలల్లో విద్యార్థులతోనూ, క్రీడలలోను అన్నింటి ప్రథమ స్థానంలో ఉండేదని తెలిపారు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలో త్రోబాల్ ఆటలో పాల్గొని ప్రథమ ద్వితీయ స్థానాల్లో అనేకమార్లు బహుమతులు తెచ్చి పాఠశాలకు మంచి పేరు తెచ్చిన శాలని 8వ తరగతి లో కూడా ఎన్ఎంఎస్ఎస్ స్కాలర్షిప్ సంపాదించిందని ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య పేర్కొన్నారు. ఆమె తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు నాగభూషణం భార్గవి కుసుమ కుమారి నరసింహులు వెంకటరమణ పాల్గొన్నారు.

## రేపు యూపీఎస్సీ సర్వీస్ పరీక్షలు

**జిల్లాలో పరీక్షలకు పట్టిష్ట ఏర్పాట్లు... మూడు పరీక్ష కేంద్రాలు**

**హాజరుకానున్న 1199 మంది అభ్యర్థులు.. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.యస్ మురళి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 14 ఆదివారం జిల్లాలో యూపీఎస్సీ కంబైన్ డ్ మెడికల్ సర్వీస్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎమ్మెస్ మురళి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సంబంధిత అధికారులతో యుపిఎస్సి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 న యుపిఎస్సి నిర్వహించనున్న కంబైన్డ్ మెడికల్ సర్వీస్ పరీక్షల పోస్టులకు ఉ.9.30 నుండి ఉ 11.30 వరకు 3 సెంటర్లలో మ.2.00 నుండి మ.4.00 వరకు 3 సెంటర్లలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 3 సెంటర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందనీ 1199 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు ముగ్గురు తహసీల్దార్లను లైజన్ అధికారులుగా, 1 జిల్లా అధికారి ని సహాయ సమన్వయ అధికారులుగా విధులు కేటాయించడం జరిగిందని, ఆర్.డి.ఓ పరీక్షా పేపర్ల కస్టోడియన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పరీక్షా కేంద్రాల వివరాలు...** 50001 శ్రీపద్మావతీ మహిళా జూనియర్ కాలేజ్ (వింగ్- ఏ), తిరుపతి., 50002 శ్రీపద్మావతీ మహిళా జూనియర్ కాలేజ్ (వింగ్- బి), తిరుపతి, 50018 ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ (వింగ్ - ఏ), ఈ సమావేశంలో ఆర్డీఓ తిరుపతి నిషాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కడా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వికాస్ మర్మత్ బాధ్యతలు స్వీకరణ

**దుశ్శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) అధికారిగా ఐఏఎస్ వికాస్ మర్మత్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం సాయంత్రం టిడిపి కుప్పం నియోజక వర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కడా పిడి వికాస్ మర్మత్ కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి శుభముహూర్తాన సాయంత్రం ఐదు గంటలకు పదవి బాధ్యతలు తీసుకున్నారు.

అనంతరం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గం ఇంచార్జ్ పి.ఎస్ మునిరత్నం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, టిడిపి నేతలు ఆయనకు దుశ్యాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.



## ఐటీ హబ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా తిరుపతి నిలుస్తుంది

**(మొదటిపేజీ తరువాయి)**

అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,ఐటి మంత్రి నారా లోకేష్‌లు పట్టుదలతో ఉన్నట్లు చెప్పారు. తిరుపతి ఐటి హబ్‌గా మారితే స్థానిక యువతకు ఉద్యోగాలు లభించి భయటిప్రాంతాలకు వెళ్ళే పరిస్థితి తప్పుతుందని ఆయన తెలిపారు. బాబు వస్తే జాబు వస్తుందని మరికొద్ది రోజుల్లోనే యువతకు జాబ్స్ దక్కుతాయని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఐటి పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహికులకు అవసరమైన అన్ని అనుమతులను వెంటనే ఇప్పించేలా చూస్తామని ఆయన తెలిపారు. ఐటి మంత్రి నారా లోకేష్ తిరుపతిని ఐటిహబ్‌గా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచిపెట్టి వెళ్ళాయని చంద్రబాబు నాయుడు పాలనలో పరిశ్రమలు ఒక్కొక్కటిగా వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఐఫోన్ ఫైవ్ అయితే చంద్రబాబు ప్రభుత్వం ఐఫోన్ 16వర్షన్ అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చెప్పారు. బాబు వస్తే జాబ్ గ్యారంటీ అనేది మరోసారి నిరూపితం కానుందని ఆయన తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే ఐటి పరిశ్రమలు ఉన్నాయని కొత్తవి కూడా తన నియోజకవర్గంలో ఉంటే బాగుంటుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. తిరుపతి, చంద్రగిరి ఎమ్మెల్యేలను కలుపుకుని ఐటి హబ్ ను ఏర్పాటకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి సునామి ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి డైరక్టర్ సత్యనారాయణ, ఎస్వీ యూనివర్శిటి ఆర్ అండ్ డి డైరక్టర్ విజయ్ భాస్కర్ రావు, టికాప్ అధ్యక్షులు వంశీ రాయల, రవి ధర్మవరపు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలి**

**18 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు భారీ జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు నగరంలో వాహనాలు తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఇందులో 18 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున 18 మందికి లక్ష 80 వేలు జరిమానా విధించి అతిగా మద్యం సేవించి వాహనాన్ని నడిపిన మరో ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ డిఎస్పి రమణ కుమార్ తెలిపారు. రోడ్డుపైన వాహనదారులకు, పాదచారులకు, ఇబ్బంది కలుగజేసే రోడ్డుకి ఇరువైపులా వ్యాపారాలు చేస్తూ ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న 62 వ్యక్తులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పెట్టగా ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున మొత్తము రూ.31,000ల జరిమానాగా స్పెషల్ కోర్ట్ ఇన్చార్జి మూడవ అదనపు జ్యుడీషియల్ సివిల్ జడ్జి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నగరంలో ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల పనితీరుపై జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అభినందించి నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో నిధులు నిర్వహించాలని సూచిం చారు. మరోవైపు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి శిక్ష పడేటట్లు కృషిచేసిన ట్రాఫిక్ డిఎస్పి రమణ కుమార్, ట్రాఫిక్ పోలీసులను జిల్లా ఎస్పీ అభినం దించి, నగరంలో యాత్రికులకు ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దండి

**గ్రామ స్వరాజ్యం వైపు ప్రభుత్వ చూపు**

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

"పల్లెలు బాగుంటే పట్టణాలు బాగుంటాయి.. పట్టణాలు బాగుంటే రాష్ట్రాలు బాగుంటాయి. రాష్ట్రాలు బాగుంటే దేశం బాగుంటుందన్న" గాంధీజీ నినాదంతో గ్రామాలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ నియంత పోకడలకు స్వస్తి పలికి గ్రామ స్వరాజ్యం వైపు ప్రభుత్వం అడుగులు వేస్తోందనీ, లక్ష్యం నెరవేరేలా పంచాయతీల కార్యదర్శులు శ్రమించాలని కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం ఎమ్మెల్యే భేటీ అయ్యారు. పంచాయతీల పాలనపై సమీక్ష చేశారు. ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికను వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం దెబ్బతినకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామానికి విధిగా వెళ్లి అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకోవాలనీ, 48గంటల్లో



గా పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని ఆదేశించారు. గ్రామ సచివాలయాల్లోని సిబ్బంది నిరంతరం పల్లెల్లో ఉంటూ, ప్రజా సమస్యలు తెలుసుకునేలా పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ప్రజా సమస్యలను పెడచెవిన పెట్టే అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. తిరుపతిజిల్లా గ్రామీణ పంచాయతీ అధికారి సుశీల దేవి, జిల్లా డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఆదిశేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



## సీనియారిటీ ఆధారంగా ప్రమోషన్లను కేటాయించాలి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సీనియారిటీని ఆధారంగా చేసుకుని నగరపాలక సంస్థల పాఠశాలల్లో తెలుగు, హిందీ భాషా స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లను కేటాయించాలని ఏపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులను ఆయన చాంబర్‌లో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నగర పాలక పాఠశాలల్లో తెలుగు, హిందీ భాష స్కూల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు, ఎస్‌జిటి పండిట్లను సీనియారిటీ ద్వారా ప్రమోషన్లను కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు వారం రోజులు గడువులో తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్,ఉపాధ్యక్షులు జగదీష్, నాయకులు అమర్నాథ్ రెడ్డి,కృష్ణమూర్తి, గుణశేఖర్ రెడ్డి, కుమారి, మధు, రూటా అధ్యక్షులు మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్లపై అవగాహన



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాలు ఎప్పుడూ చెప్పి రావు అని ఎటువంటి సందర్భంలో జరుగుతాయో ఎవరికి తెలియని ప్రజలు తెలుసుకోవాలని రేణిగుంట పట్టణ ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లకు సంబంధించి అవగాహన కార్యక్రమం చేపట్టిన రేణిగుంట అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి. శుక్రవారం రేణిగుంట పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి అర్బన్ ఎస్పీ, ఆదేశాల మేరకు రేణిగుంట డి.ఎస్పీ ఎస్ సిఐ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపి క్రమంలో హెల్మెట్ ధరిస్తే ఎటువంటి ఉపయోగాలు ఉంటాయో అనుకోకుండా ప్రమాదం జరిగిన మన శరీర భాగంలో సున్నితమైన భాగమైనటువంటి తల. తలకు పూర్తిస్థాయిలో రక్షణ కవచం హెల్మెట్ అని కనుక ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి పోలీస్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అంతేకాకుండా పోలీస్ నిబంధనలు పాటిస్తూ నడుచుకోవాలని అట్ల నిబంధన పాటించిన వారికి చట్టపరమైన చలానాలు విధించబడతాయని కనక ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ రవాణా శాఖ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో తిరునాళ్లు ప్రారంభం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో తిరునాళ్లు సందర్భంగా శుక్రవారం ఉదయం వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ ధ్వజావరోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పుష్కరి నుంచి తీర్థం తీసుకొని అభిషేకం నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రెడ్డమ్మ భాగవతాధారిని వారిచే పాండవ జననం అక్రమాన్ని తూర్పు వీధి యాదవ్ కులస్తులు నిర్వహించారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాటక కళామండలి కిరణ్ కుమార్ బృందం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరికుమార్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## స్టైఫండ్ పెంచాలని పశువైద్య విద్యార్థుల ధర్నా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పశువైద్య విద్యార్థులకు ఇస్తున్న స్టైఫండ్‌ను రూ. 7వేల నుండి రూ. 15వేల వరకు పెంచాలని శుక్రవారం తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర పశువైద్య కళాశాల విద్యార్థులు తమ తరగతులను బహిష్కరించి ఆంధ్రప్రదేశ్ పశువైద్య విద్యార్థి సంఘం అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి తమ స్టైఫండ్ 7000 మాత్రమే ఉందని, అది మా రోజు వారి అవసరాలకు సరిపోవటం లేదని, రోజువారి కూలీల కంటే తక్కువగా మాకు ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశంలోనే అతి తక్కువ స్టైఫండ్ ఆంధ్రప్రదేశ్ పశు వైద్య విద్యార్థులకు ఉందని, తక్షణమే జూనియర్ పశువైద్య డాక్టర్లకి స్టైఫండ్ రూ. 15వేలకు పెంచి రాష్ట్ర ప్రభుత్వం మా గౌరవాన్ని కాపాడాలని శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక మంత్రి అచ్చం నాయుడుని కోరుతున్నామన్నారు. ప్రతి నెల మొదటి తారీకునే విద్యార్థుల అకౌంట్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ పశువైద్య విద్యార్థుల సంఘం అధ్యక్షులు జూనపూడి ఎజ్రా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. ధర్నాలో భాగంగా కాలేజ్ మెయిన్ బిల్డింగ్ నుండి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్‌బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించి యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కి తమ వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఆకాష్, వైస్ ప్రెసిడెంట్ పవన్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు



## వాహనాల అవినీతిపై విచారణ చేపట్టాలి

**బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**15 లోపు పత్రాలు చూపకపోతే కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా**

**బీజేపీ డిమాండ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ వాహనాలలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ విచారణ చేపట్టాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డిని కార్పొరేషన్ వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, ఎఫ్‌సి పత్రాలు చూపాలని కోరారు. బిజెపి నేత భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ వాహనాలు ఫిట్నెస్ సర్టిఫికెట్, ఎఫ్‌సి, ఇన్సూరెన్స్, డీజిల్ ఖర్చులకు సంబంధించి జరిగిన అక్రమాలలో అవినీతిపై విచారణ చేపట్టి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యూ బాలాజీ కాలనీలోని కార్పొరేషన్ వాహనాల యార్డ్ నందు ఉన్న వాహనాలను బిజెపి బృందం పరిశీలించారు. వాహనాలలో చాలావరకు మరమ్మత్తులకు గురై అరిగిపోయిన టైర్లతో వాహనాలు అక్కడే ఉండడాన్ని బిజెపి బృందం గమనించారు. ఇటువంటి వాహనాలు నగరంలో తిరగడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ఈ వాహనాల ద్వారా ప్రాణహాని జరిగితే దీనికి బాధ్యులు ఎవరని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. కార్పొరేషన్ వాహనాలలో పెద్ద లారీలు 2, ట్రాక్టర్లు 18, ఆటోలు 106, ఉన్నాయని గుర్తించారు. వీటన్నిటికీ తగిన ఆధారలతో ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ ఎఫ్‌సి గల పత్రాలను ఈనెల 15 తేదీ లోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్పొరేషన్ కార్యాలయాన్ని నిర్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాయల్, రాష్ట్ర నాయకులు హరినాయుడు, బిజెపి నాయకులు దయానందస్వామి, కిట్టు రాయల్, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.




## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం గ్రామాల్లో అతిసార వంటి అంటు వ్యాధులు, డెంగి, మలేరియా కేసులు పెరుగుతున్న దృష్ట్యా పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రధానంగా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి కోరారు. ఆమె మాట్లాడుతూ పంచాయతీలో 15 ఫైనాన్స్ నిధులు వినియోగించుకోవాలని సూచించారు. శ్రీకాళహస్తిలో



గ్రామపంచాయతీ కార్యదర్శులతో జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల వారీగా గ్రామాల్లోని పరిస్థితులపై ఆరా తీసి తగు ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం గ్రామాల్లో డయేరియా కేసులు నమోదవుతున్నాయని, మరోవైపు డెంగీ, మలేరియా రోగాలు కూడా ప్రబలుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ అప్రమత్తం గా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో అత్యున్నత పారిశుద్ధ్య ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిధులు కొరత సాకు చూపించద్దని, ప్రతి పంచాయతీలో ఉన్న 15 ఫైనాన్స్ నిధులు వినియోగించుకోవాలని సూచించారు. నిధులు అవసరంలేని దోమల నివారణ చర్యలు ఆయిల్ బాయిల్ వేయడం వంటి, పనులు చేయాలని సూచించారు. వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని కోరారు. ఎక్కడైనా నిధులు కొరత ఉంటే మండల నిధుల నుంచి నిధులు కేటాయింపు చేస్తామని, ప్రస్తుతం అల్పత్వం వహించకుండా గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయి నివేదికలు ఇస్తూ తాగునీరు సమస్య దోమల నివారణ, మురికి కాలవలలో శుభ్రం చేయడం నీరు నిలిచే ప్రదేశాల్లో దోమల నివారణ చేయడం వంటి పనులు ముమ్మరం చేయాలని ఆదేశించారు.

## విద్యుత్, వైద్య శాఖలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఉద్యోగాలు అమ్ముకున్నారు

**సదుం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రమాణానికి సిద్ధమా**

**సీబీసీఐడీకి టీడీపీ నాయకుల ఫిర్యాదు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వైకాపా సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విద్యుత్ వైద్య శాఖలలో ఉద్యోగాలను అమ్ముకున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో విద్యుత్, వైద్య భూగర్భ గనుల శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూములను, గనులను దోచుకోవడమే కాక నిరుద్యోగుల కడుపు కొడుతూ కోట్లి కోట్లాది రూపాయలు సొమ్ము దోచుకున్నారని, ప్రధానంగా విద్యుత్ శాఖ అధికారుల్ని తన గుప్పెట్లో పెట్టుకొని ఎన్నికలు నోటిఫికేషన్ కి రావడానికి 15 రోజులు మునుపు దాదాపు 700మందిని ఫీల్డ్అసిస్టెంట్లను, కంప్యూటర్ ఆపరేటర్లగాను ఆఫీస్ అసిస్టెంట్‌గాను మరి ఇతర ఉద్యోగాలు పేరుతో కనీసం అప్లికేషన్ వెరిఫై కూడా చేయకుండా నియమించుకున్నారు. తగిన అర్హతలు లేకపోయినా వాళ్ళ దగ్గర ఒక్కొక్క ఉద్యోగానికి 5లక్షల నుండి 10లక్షలు వసూలు చేసి నిరుద్యోగులు కడుపు కొట్టారు. ప్రధానంగా తన సొంత నియోజకవర్గంలో 25 సబ్‌స్టేషన్లలో దాదాపు 100 మందిని నియమించుకుని పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారు. పెద్దిరెడ్డి పేరు చెప్పి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు. ఈ యొక్క నియమకాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ నుండి గాని కనీసం అనుమతి లేకపోవడం దురదృష్టం. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖలో, నేషనల్ హెల్త్ మిషన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనటువంటి స్టాఫ్ నర్సులు, ల్యాబ్‌టెక్నీషియన్లు, ఆఫీస్ అసిస్టెంట్లు ఉద్యోగాలు దాదాపు 375 ఉద్యోగాన్ని నిబంధనలు అతిక్రమించి అప్పటి డిఎం హెచ్‌ఓ డిసిహెచ్‌ఎస్‌ను బెదిరించి 375 ఉద్యోగాన్ని నియమించుకున్నారు. ఇందులో దాదాపు 20కోట్లకు పైగా చేతులు మారింది. దీనిపైన కూడా విచారణ జరిపించమని రాష్ట్రంలో సీబీసీఐడీకి విజ్ఞప్తి చేశామన్నారు. తవ్వేకొద్దికి పెద్దిరెడ్డి పాపాలు గుట్టలు గుట్టలుగా బయటకు వస్తుందని, ఇప్పటికైనా పెద్దిరెడ్డి తన తప్పును ఒప్పుకొని సదుము అయ్యప్ప స్వామి దేవాలయంలో తాను ఎవరి దగ్గర డబ్బులు వసూలు చేయ లేదని ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నారా అని తెలుగుదేశం నాయకులు సూటిగా ప్రశ్నిస్తున్నాం. ఇప్పటికైనా పెద్దిరెడ్డి తాను దోచుకున్న డబ్బులు అన్ని తీసుకొని వచ్చి అయ్యప్పస్వామి దేవాలయంలో హుండీలో వేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, తవణంపల్లి మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి మధుయాదవ్, రైతు కార్యదర్శి బాబు నాయుడు పాల్గొన్నారు.

# అత్యవసర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలి

**- అతిసారతో అవస్థ పడుతున్న నీరువాయిని సందర్శించిన ఎమ్మెల్యే ఆదిమూలం**
**- ఎమ్మెల్యే చొరవతో కదిలిన జిల్లా వైద్య యంత్రాంగం**

**పుత్తూరు (పిచ్చాటూరు), మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న నీరువాయి దళితవాడలో గత ఐదు రోజులుగా గ్రామంలో అతిసారంతో ప్రజలు తీవ్ర అవస్థను ఎదుర్కొంటున్నారు. గ్రామాన్ని శుక్రవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం డిఎంహెచ్ఓ శ్రీహరితో కలిసి సందర్శించారు. బాధిత కుటుంబాలను బాధితులను పరామర్శిస్తూ గ్రామంలో అత్యవసర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలని 24 గంటలు గ్రామంలోని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన రోగులకు చికిత్స అందించాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో మురుగు నీటి కాలువలను పరిశీలించి పాతుకుపోయిన మురుగు నీటిని వెంటనే తొలగించాలని, పారిశుధ్యం పై ప్రత్యేక చర్య లు కోవాలని గ్రామ కార్యదర్శిని ఎంపీడీవోను ఆదేశించారు. గ్రామంలో తాగునీరు అందిస్తున్న పైప్ లైన్ లో పలుచోట్ల లీకేజీలు అవుతుండడంతో మురికి నీరు త్రాగునీటిలో కలిసి కలుషితం అవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పైప్ లైన్ లో లీకేజీని అరికట్టకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఇలం గోవన్ రెడ్డి, వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కొండురు బాలరాజు,జయచంద్ర నాయుడు, రజిని, కరివరధన్, అరుళ్ ప్రకాష్, యన వి నాగరాజు, శరవణన్, ఆరుమొగం, ఏకాంబరం, రుకేష్, లడ్డు మోహన్, ప్రకాష్, హెంద్రీ, సంపత్, నాగేంద్రన్, రాజ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.


నీరువాయి గ్రామాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం


గంగినేని చెరువును పరిశీలిస్తున్న చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

# కట్టమంచి, గంగినేని చెరువులను సుందరంగా తీర్చిదిద్దుతాం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరంలోని కట్టమంచి, గంగినేని చెరువులను ఆధునిక హంగులతో సుందరంగా తీర్చిదిద్దుతామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే, మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి కట్టమంచి, గంగినేని చెరువు, కట్ట ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల విస్తీర్ణం, కాలువల పొడవు, ఆక్రమణలు తదితర అంశాలపై చర్చించారు. చెరువుకు సంబంధించి సర్వే రికార్డులను తెప్పించి పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువులకు నీళ్లు వచ్చే కాలువలను శుభ్రంగా ఉంచాలని, కాలువల్లో అడ్డంకులను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, కాలువలు ఆక్రమణలకు గురికాకుండా ఫెన్సింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో కట్టమంచి, గంగినేని చెరువు కట్టలను మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని, ప్రజల సౌకర్యార్థం ఆధునిక వసతులతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గంగినేని చెరువులో కొండమిట్ట, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల కోరిక మేరకు వారికి అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించడానికి అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. చిత్తూరు నగరంలో ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించేలా సుందరీకరణ పనులు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ డిఈ హీరాలాల్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# గత పాలకులు స్వామివారి ఆస్తులను దోచుకున్నారు

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సం జయ్**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** గత పాలకులు స్వామివారి ఆస్తులను దోచుకున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం కుటుంబ సమేతంగా ఆయన తిరుమల శ్రీవారి దర్శించుకున్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ గత వైసీపీ పాల నపై తీవ్ర విమర్శలు చేసారు. అన్యమతస్తులకు అధికా రులు ఇచ్చి హిందూ ధర్మం మీద దాడి చేశారన్నారు. శ్రీవారి ఆస్తుల దోపిడిపై, ఎర్రచందనం స్మగ్లింగ్ గురించి నివేదిక కోరుతామని, అమిత్ షా దృష్టికి తీసుకెళ్తామని వైసీపీ వారిని హెచ్చరించారు. ఎర్రచందనం స్మగ్లర్ల వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు. ఇవాళ వైకాపా వారికి వేల కోట్లు రూపాయలు పెట్టుబడులు పెట్టే స్థాయికి ఎర్రచందనం స్మగ్లర్లు ఎదిగారని, ఇకపై ఎన్‌డీఏ సర్కారులో వారి ఆటలు సాగవని హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, భారతదేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలబెట్టేందుకు, వికసిత భారత్ లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న నరేంద్రమోదీకి ఆ దేవదేవుడు మరింత శక్తిని అందించాలని ప్రార్థించడం జరిగిందని మంత్రి బండి సంజయ్ తెలిపారు. అనంతరం తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో బండి సంజయ్‌ని బీజేపీ రాష్ట్ర సెక్రటరీ కోలా ఆనంద్ శ్రీకాళహస్తి దేవస్థానం యొక్క శేష వస్త్రం కప్పి, తీర్థ ప్రసాదాలుతో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళా గారం సుబ్రమణ్యం రెడ్డి, ఎస్వీ రమణ, బీడీ బాలాజీ, కొండేటి గోపాల్, లక్ష్మంగారి రమణా రెడ్డి, కునాటి నాగరాజు, వేదం నాగరాజు, ఈగ బాలాజీ, జీవి అమర్నాధ్, కె హరీష్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, కన్నా వెంకటేశ్వర్లు, గోపాల్, చొక్కాని రవిచంద్ర, యతీష్, తానికొండ్ల భరత్ నాయుడు, సాయి, కార్తిక్ రెడ్డి, సజ్జల హరీష్, రాజనేల, బాలాజీ, బాల గురవయ్య పాల్గొన్నారు.

### డ్రై డే, పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం...

# రోగాలను అరికడదాం..

**- వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించండి**
**- కమిషనర్ అదితి సింగ్**

**తిరుపతి నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రజలు ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించడం ద్వారా వ్యాదులు ప్రబలకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 1 నుండి జూలై 31 వ తేదీ వరకు స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విదితమే. డ్రై కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంజినీరింగ్, హెల్త్ అధికారులు, సిబ్బందితో కలసి కమిషనర్ తనిఖీలు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, డ్రై డే, వ్యాదులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు కమిషనర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, డ్రై డే వంటివి పాటించడం వలన డయేరియా, చికెన్ గున్యా, మలేరియా డెంగ్యూ వంటి విష జ్వరాలు దరిచేరవని అన్నారు. దోమల లార్వాలు మురుగునీటి లో, నిల్వ ఉంచిన నీటిలో ఎక్కువగా ఉంటాయని అన్నారు. వారంలో శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అన్నారు. అలాగే తాగిన వాటర్ బాటిల్స్, టెంకాయ చిప్పలు, వినియోగించాలని ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, టైర్లు వంటివి ఇంటి పరిసరాల్లో ఉండకుండా, అందులో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తద్వారా వ్యాదులకు కారణమైన లార్వాలు పెరగకుండా ఉంటాయని అన్నారు. ప్రతి రోజూ కాచిన నీరు తాగడం మంచిది అన్నారు. వ్యాదులు వచ్చిన తరువాత ఇబ్బందులు ఎదుర్కొనకుండా , ముందే నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకుని తమకు సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. నగరంలోని అన్ని డ్రైయినేజీ కాలువలు తరచుగా శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని అన్నారు. అలాగే నీటి సాంద్రత పరీక్షలు తప్పకుండా నిర్వహించి, రికార్డు నిర్వహించాలని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డిఈలు మహేష్, శ్రావణి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రుయా మెంటల్ హెల్త్ రివ్యూ బోర్డ్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి నందు మానసిక రోగుల కొరకు "మెంటల్ హెల్త్ రివ్యూ బోర్డ్ ను శుక్రవారం ప్రారంభించారు. ఎస్వీ వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి మానసిక వైద్య శాస్త్ర విభాగంలో నెలకొల్పారు. మెంటల్ హెల్త్ రివ్యూ బోర్డ్ నందు చైర్‌పర్సన్‌గా రిటైర్డ్ డిస్టిక్ జడ్జ్ పిఆర్ రాజీవ్ నియమితుల య్యారు. ఆయనతోపాటు ఐదు మంది సభ్యులు ఇందులో బాధ్యతలు స్వీకరించారు. మానసిక రోగులకు కలిగే అసౌకర్యాలు గురించి వీరికి తెలియపరచినట్లయితే, న్యాయ సలహాలు, వైద్యరంగంలో వారికి కావలసిన వైద్యం అందించడానికి ఈ మెంటల్ హెల్త్ బోర్డ్ సహాయ సహకారాలు అందించేలా బోర్డులో తీర్మానం చేశారు. ఈ మెంటల్ హెల్త్ బోర్డ్ చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు అనుసంధానంగా వ్యవహరిస్తుందని పిఆర్ రాజీవ్, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జ్ తెలిపారు. చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు గురించి, ఈ బోర్డు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మానసిక రోగులకు కలిగే ఇబ్బందులను ఈ బోర్డు ద్వారా వారికి తగు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ మెంటల్ హెల్త్ రివ్యూ బోర్డ్ అవగాహన కార్యక్రమాలు, ప్రజలకు, రోగులకు అందుబాటులో ఉండేలా రూట్ మ్యాప్ ను తయారు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సునీత, మెంటల్ హెల్త్ బోర్డ్ మెంబర్స్ డాక్టర్ మల్లికార్జునరావు, డాక్టర్ రుషేంద్ర, డాక్టర్ భూపాల్ నాయుడు, స్వచ్ఛంద సేవా సంస్థ పి.తాయారు, ఎస్వీ వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.



# పదవీ బాధ్యతలు స్వీకరించిన కడ ప్రాజెక్టు డైరెక్టర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలెక్టర్ క్యాంప్ ఆఫీసు నందు కలసి కుప్పం డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్టుగా డైరెక్టర్ నియామకం కాబడ్డ వికాస్ మర్మట్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులును కలసి పుష్పగుచ్చం అందజేశారు. కలెక్టరెట్ కు విచ్చేసిన కడ ప్రాజెక్టు అధికారికి డిఆర్ఓ పుల్లయ్య పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ కుప్పం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎం ఎల్ సి డా. కంచర్ల శ్రీకాంత్, కుప్పం ఆర్డిఓ పి.శ్రీనివాసులతో సమావేశమయ్యారు. కుప్పం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్న కడ ప్రాజెక్టు డైరెక్టర్ కు ఆర్డిఓ, కుప్పం తహశీల్దార్ హరికుమార్ లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.





# 18 నుంచి కుష్టు వ్యాధి సర్వే చేపట్టాలి

## - జిల్లా వైద్య అధికారులు డాక్టర్లు శ్రీహరి, శ్రీనివాస రెడ్డి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 18 తేదీ నుంచి ఆగస్టు 2 వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, జిల్లా కుష్టు ఎయిడ్స్, టీవీ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జిల్లాలోని వైద్యాధికారులందరికీ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి ప్రారంభించారు. జిల్లాలోని ఆశ వర్కర్లు, వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శ లేని మచ్చలు గుర్తించి వారి వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారి దగ్గర పరీక్ష చేయించి వాటికి సంబంధించిన చికిత్సను అందించాలన్నారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని, ఈ వ్యాధి చికిత్స కారణాలు నివారణ చర్యలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే కుష్టి వ్యాధి లక్షణాలు, చికిత్స విధానం తదితర వాటిని వైద్య అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా కుష్టు ఎయిడ్స్, టీపీ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మచ్చలను అశ్రద్ధ చేయకుండా శరీరంలో పూర్తిగా పరీక్ష చేయాలన్నారు. ఇందుకోసమే ఆడవాళ్లను ఆశ వర్కర్లు మగవాళ్ళను మేల్ వాలంటీర్లు పరీక్ష చేస్తారన్నారు. అలాగే డామియ ఎన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ కార్యదర్శి శివ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కుష్టు వ్యాధి గురించి వైద్యాధికారులకు ఆయన వివరించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ మృదులవాణి, డాక్టర్ హరిత, లెప్రసీ వార్డు వైద్యాధికారి డాక్టర్ మధుబాబు, డిస్ట్రిక్ట్ న్యూక్లిస్ టీం, డాక్టర్ ఎస్వీ రమణ, ఫిజియోథెరపిస్ట్, డిపిఎమ్ఓ. తిరుజ్ఞానం, డిప్యూటీ డెమో. కిరణ్ కుమార్, ఎస్.ఓ.నాగేంద్ర కుమార్, జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అందే వినతులపై తక్షణమే స్పందించండి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో రెవెన్యూ శాఖ ప్రధాన పాత్ర పోషించిందని, ఇక రెవెన్యూ సంబంధిత అంశాల పరిష్కారంపై దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓ లు, తహశీల్దార్లతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన వినతులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా అందిన వినతులు, ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిన అర్జీలు, జనన, మరణ ధ్రువపత్రాల పంపిణీ, ఏపి సేవా సర్వీసెస్, పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో నిత్యావసర వస్తువుల పంపిణీ తదితర అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024 జూన్ 18 నుండి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన అర్జీలను శాఖల వారీగా పంపడం జరిగిందని,ప్రతి అధికారి ప్రతి రెండు గంటలకు ఒకసారి శాఖాపరంగా మెయిల్స్‌ను పరిశీలించి వినతుల పై అధికారులు వెంటనే స్పందించాలని తెలిపారు. రెవెన్యూకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలన నివేదికతో చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఇది వరకు ప్రధాన భూమిక పోషించిన రెవెన్యూ శాఖ ఇక కాలయాపన చేయకుండా రెవెన్యూ సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్ళకుండా అర్థవంతంగా నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు అందిన 97 వినతులకు సంబంధించి తగు నివేదికను ఈ నెల 16 ఉదయం లోపు పంపాలని, అదే రోజు సాయంత్రం 4 గంలకు ఈ అంశం పై సమీక్ష ఉంటుందని, సహాయనిధి కొరకు అందిన వినతులలో చేయదగిన వాటికి నివేదిక ఇచ్చి చేయలేని వాటికి తగిన ఎండార్స్మెంట్‌ను తగు విధి విధానాలను సూచిస్తూ అర్జీదారునికి పంపాలన్నారు. సంబంధిత నివేదికను వెబ్ సైటు నందు అప్ లోడ్ చేయాలన్నారు. కుప్పంలో ముఖ్యమంత్రికి అందిన వినతుల పరిష్కారంపై కూడా చర్యలు చేపట్టాలని తెలిపారు. జనన మరణ, కుల ధృవీకరణ పత్రాల మంజూరుకు సంబంధించి ఇప్పటికే పెండెన్సీ ఎక్కువగా ఉన్నదని, పెండెన్సీని తగ్గించాలని, దరఖాస్తుదారులు వారు ఇచ్చిన చిరునామాతో క్షేత్ర స్థాయిలో వివరాలను సరి చూసుకుని సంబంధిత విఆర్ఓ ల నివేదికతో తహశీల్దార్‌లు ధృవీకరణ పత్రాలను త్వరితగతిన మంజూరు చేయాలని, ఆన్ లైన్ లో ధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. ఏపిసేవా ద్వారా అందించే రెవెన్యూ సేవలలో 671 బియాండ్ ఎస్ఎల్ఏ లో కలవని, తవణంపల్లి మండలంలో ఎక్కువగా కలవని, వీటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో అందించే వస్తువుల పంపిణీ ప్రతి నెల 15 వ తేదీ కల్లా పూర్తి కావాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న చౌక దుకాణాల డీలర్ల వివరాలను సమర్పించాలని, డిఎస్ఓను ఆదేశించారు. ప్రతి మండలంలో జరుగుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థను తహశీల్దార్లు పర్యవేక్షిస్తూ క్షేత్ర స్థాయిలో డిటి, సీనియర్ జూనియర్ అసిస్టెంట్ పరిశీలించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఆర్ఓ బి.పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవానీ, డిఎస్ఓ శంకరన్, డి ఎల్ డి ఓ రవి కుమార్, ఏడి సర్వే గౌస్ భాషా, ట్రాన్స్కో ఇఇ హరి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అందే వినతిలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు దిశ నిర్దేశం చేస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సినీ దర్శకుడు గోపీచంద్ సంగీత దర్శకుడు తమన్, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు వేర్వురుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్ధప్రసాదాలు అందజేశారు.

**శ్రీవారిని దర్శించుకున్న చికోటి ప్రవీణ్ :** శ్రీ వేంకటేశ్వరుడిని తెలంగాణ బీజేపీ నేత చికోటి ప్రవీణ్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల చికోటి ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ ఏపీలో హిందుత్వం పెరగాలని ఓ హిందూ వాదిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లల్లో ఏపీలో అధికంగా మత మార్పిడిలు జరిగాయన్న ఆయన ఏపీ బీజేపీ నాయకులు ఘర్ వాపాసి లాంటి కార్యక్రమాలు నిర్వహించి, మతమార్పిడిలు జరగకుండా చూడాలని సూచించారు.





**శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్:** వేంకటేశ్వరుడిని తెలంగాణ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వ చనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల తెలంగాణ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజల అభీష్టం మేరకు మారుతుంటాయని అన్నారు. ప్రజలకు మంచి చేస్తే మరో అవకాశాని మనకి కల్పిస్తారని తెలియజేశారు.





# ఎమ్మెల్యే బొజ్జల కుటుంబం సభ్యులతో ఎమ్మెల్యే నాని

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యేతో చంద్రగిరి ఎమ్మెల్యే పులిపర్తి నాని ఊరందూరు గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని తన నివాసంలో కలవడం జరిగింది. నియోజకవర్గం పలు విషయాలపై ఇద్దరు ఎమ్మెల్యేలు మాట్లాడుకోవడం జరిగింది. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులను పులివర్తి నాని ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి నాని ఆరోగ్య విషయాలు. కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# గోవింద భగవత్పాద వాక్యార్థసభ ప్రారంభోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** 2024-25 సంవత్సరానికి సంబంధించి అద్వైత వేదాంత విభాగం ద్వారా గోవింద భగవత్పాద వాక్యార్థసభ అనే శాస్త్రార్థ సభలను ప్రతిమాసం విశ్వవిద్యాలయంలో ప్రత్యేకించి అద్వైత వేదాంత శాస్త్రం అధ్యయనం చేసే అద్వైత వేదాంత విభాగం ద్వారా ఈ అకాడమిక్ సంవత్సరంలో ఉద్ఘాటన శుక్రవారం విశ్వవిద్యాలయంలోని ప్రముఖ చెలికాని అన్నారావు సభాభవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారస్వతాతిథులుగా కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, రాజీవ్ గాంధీ క్యాంపస్, శృంగేరి అద్వైత వేదాంత విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ మహాబలేశ్వర్ భట్ విచ్చేసి, విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేదాంతంలో ఉన్న విషయాలను శాస్త్రార్థ చర్చల ద్వారా విద్యార్థుల చేసినప్పుడు మాత్రమే ఆ శాస్త్రం చాలా దృఢంగా ఉంటుందన్నారు. అందువలన విద్యార్థులందరూ కూడా ఈ శాస్త్రర్థ సభలలో పాల్గొని వారి శాస్త్రజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జీఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు శాస్త్ర జ్ఞానాన్ని పెంపొందించుకోవడం కొరకు ఇటువంటి శాస్త్రార్థ సభలు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులు అందరూ కూడా ఇటువంటి శాస్త్రార్థ సభల్లో పాల్గొని వారి జ్ఞానాన్ని ఇంకా పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అద్వైత వేదాంత విభాగం వరిష్టాచార్యులు ప్రొ.గణపతి భట్, విభాగ అధ్యక్షులు ప్రొ.కె.ఎస్. సతీష, డా. నాగరాజు భట్, డా.మనోజ్ షిండే, డా.శ్రీహరిదాయగుడే, విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.



## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఈశ్వర్ ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జోష్ ప్రాపర్టీస్ అధినేత ఈశ్వర్ ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఈశ్వర్ ప్రకాష్‌ను ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాయలసీమ రంగస్థలం చైర్మన్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు శ్రీవారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం యాదవ్, వైఎస్ బాబు, దీపక్ యాదవ్, టీ.సుబ్రహ్మణ్యం రెడ్డి, జయంత్ కుమార్ పాల్గొన్నారు.

## ఏపీఆర్‌సెట్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని వివిధ యూనివర్శిటీల్లో పీహెచ్.డీ కోర్సులో ప్రవేశానికి చేపట్టిన ఏపిఆర్‌సెట్ 2023-24 ఫలితాలు విడుదలయ్యాయి. ఇందుకు సంబంధించిన ఫలితాలను కన్వీనర్ ఆచార్య బి. దేవప్రసాదరాజు తిరుపతిలో శుక్రవారం విడుదల చేశారు. మే నెలలో నిర్వహించిన ఏపిఆర్‌సెట్ పీహెచ్.డీ ప్రవేశ పరీక్షకు 10,050 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 8,651 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 4,352 మంది ఇంటర్వ్యూలకు అర్హత పొందారు. 3,476 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరికి ర్యాంకులను కన్వీనర్ ఆచార్య బి. దేవప్రసాద్‌రాజు ప్రకటించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు కౌన్స్ లింగ్ తేదీలను తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. ఫలితాలను వెబ్సైట్ లో అందుబాటులో ఉంచామని తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రతి శుక్రవారం అందరూ డ్రైడే పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నపూర్ణ రావ్ పేర్కొన్నారు. మండలంలోని పెళ్ళకూరు మిట్ట గ్రామం నందు ఫ్రైడే డ్రైడేలో భాగంగా వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు స్థానికులతో మాట్లాడుతూ ఇళ్లల్లో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరి బోండాలు ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాలలో ఉంచకుండా చూడాలని వారు సూచించారు. కాలవలకు అడ్డంగా రాళ్లు పెట్టడం వల్ల నీరు నిల్వ ఉంటుందని , వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు కాలవలను ప్రతిరోజు శుభ్రం చేయాలని ఎక్కడా చెత్త కనిపించకుండా ప్రతిరోజు వీధుల్లో ఉన్న చెత్తను శుభ్రం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,పెళ్లకూరు ఏ.ఎన్.ఎం నాగూరమ్మ, మహిళా పోలీస్ కుమారి రమ్య, హెల్త్ అసిస్టెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో పని చేయండి

- ఇంచార్జ్ ఎంపీడీవోకు జెడ్పి సీఈఓ హెచ్చరిక



ఎంపీడీవో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈఓ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో పనిచేయాలని గుడిపాల ఇంచార్జ్ ఎంపీడీవోకు జిల్లా పరిషత్ సీఈవో గ్లోరియా హెచ్చరిక చేశారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధ్యతాయుతంగా ఉద్యోగులందరూ పనిచేయాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచార హక్కు చట్టం సంబంధించిన ఫైళ్లను త్వరగా అందించాలన్నారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అవినీతికి ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ఉపేంద్ర, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తాం

- బొజ్జల రిషిత రెడ్డి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండల ప్రజల కోరిక మేరకు మండల చుట్టుపక్కల పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ సంబంధిత బాధితులకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సృష్టి చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషిత రెడ్డి తెలిపారు. శుక్రవారం రేణిగుంటలో పరిటించిన ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవ గురించి సిబ్బందితో ఆమె అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లో కావలసినటువంటి మెరుగైన సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు హాస్పిటల్లో సౌకర్యాలు కొంతమేర మెరుగ్గా ఉన్నాయని సిబ్బంది ఇచ్చిన సమాచారంలో హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరారు. అలాగే స్థానిక మండల ప్రజల విజ్ఞప్తితో కిడ్నీ సంబంధిత బాధితులకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు ఇబ్బందులు పడుతున్నారని చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు తన దృష్టికి తీసుకువచ్చారని, ఇందుకు సంబంధించిన తగిన సౌకర్యాలు కల్పించే విధంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషిత రెడ్డి రిషిత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముని చంద్ర రెడ్డి, టీడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జీ విశ్వనాథం, మునిస్వామి నాయుడు, కరకంబాడి మునయ్య, రమణ శివయ్య నాయుడు, కొ కోరియిర్ రవి కన్నన్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనుల్లో...

# అవినీతి నియంత్రణకు కమిటీ ఏర్పాటు చేయాలి

- కేంద్ర సహాయ మంత్రిని కోరిన బిజెపి జిల్లా కార్యదర్శి ఖాయం హరినాథ్ రెడ్డి

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** వలసలను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నదని దానిని నియంత్రించడానికి జిల్లా స్థాయి



మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని చిత్తూరు జిల్లా బిజెపి కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి విన్నవించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సమేతంగా తిరుమలకు విచ్చేసి, స్వామి వారిని దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న ఆయనను హరినాథ్ రెడ్డి బృందం కలుసుకుంది. ఈ తిరుపతి ఎయిర్ పోర్ట్ నందు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వం లో ఎన్.ఆర్.ఇ. జి.యస్ నిధులు పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతున్నాయని, క్షేత్రస్థాయిలో సిబ్బంది అవక తవకలకు పాల్పడుతున్నట్లు మంత్రికి తెలియజేశారు. కష్ట పడుతున్న కూలీలకు శ్రమ మిగులుతున్నదని క్షేత్ర సహాయకులకు లక్షలు సంపాదన వస్తున్నదని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని నియంత్రించడానికి మండల స్థాయిలో జిల్లా స్థాయిలో చురుకైన కేడర్ను కమిటీగా నిమ్మిస్తే అవినీతిని కొంతమేర అరికట్టవచ్చునని తెలియజేశారు.వీరి విన్నపాన్ని ఆలకించిన మంత్రి ఈ విషయంపై అధికారులతో చర్చించి త్వరలో తగు చర్యలు చేపడతామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతున్న కేడర్ ని గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలని పార్టీ ఆలోచిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# కుప్పం ఇంజనీరింగ్ కాలేజీకి అటానమస్ హెూదా

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీకి యుజిసి న్యూఢిల్లీ వారిచే 10 సంవత్సరములకు (2024-25 నుండి 2033-34 వరకు) అటానమస్ హెూదా (స్వయంప్రతిపత్తి) లభించిందని కళాశాల చైర్మన్ బి.సి నాగరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కూడిన ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ బోధన, పరిశోధనలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంతరించుకొందని, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కూడలిలోని కుప్పం మారుమూల ప్రాంతం లో 2001 ప్రారంభించబడిన కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ బి ఎ, న్యాక్ ఏ గ్రేడ్ హెూదాను సాధించి ఉన్నత విద్యారంగంలో జాతీయ స్థాయిలో ఉత్తమ విద్యాసంస్థగా గుర్తింపును పొందిందని, యూజీసీ అటానమస్ గుర్తిపు నేపథ్యంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ నేడు సాంకేతిక రంగములో ఉన్నత లక్ష్యాలను విద్యార్థులు అందుకునేలా తన పాఠ్యాంశాలను రూపకల్పన చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసిందని, విద్యారంగంలో ఆధునిక సాంకేతికను గరిష్టంగా వినియోగిస్తూ చక్కటి మౌలిక సదుపాయాలతో అపారమైన అనుభవం గడించిన అధ్యాపక బృందంతో పరిశ్రమల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ తదనుగుణంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ముందడుగు వేస్తున్నదిని ప్లేసెమెంట్‌ల విషయంలోను ప్రపంచంలోని అతిపెద్ద బహుళార్ధసాధక కంపెని (ఎంఎన్ సి)లలో ఆకర్షణీయమైన ప్యాకేజీలను విద్యార్థులు అందుకునేలా తీర్చిదిద్దుతుందని, కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ టాప్ రిక్రూటర్స్‌లను ఆకర్షిస్తూ విద్యారంగానికి పరిపూర్ణతను అందిస్తూ బోధనలో మైలురాయిని సాధించిందని తెలిపారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వివిధ విభాగాలలో విద్యార్థులు చక్కటి అనుభూతి పొంది ప్రపంచ సాంకేతికను అందిపుచ్చుకొనేలా కోర్స్‌ల రూపకల్పనకి ప్రణాలికను సిద్ధంచేస్తున్నదని సివిల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటిలిజన్సీ మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ విభాగాల్లో గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో కోర్సులను అందిస్తుందని, వీటితోపాటు డిప్లొమా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని ఇంజినీరింగ్ విభాగములో పరిశోధనలకు పెద్దపీట వేస్తూ పిహెచ్‌డి కోర్స్ లను కూడా నిర్వహిస్తున్నది తెలిపారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌కు అటానమస్ హెూదా రావడానికి కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సుధాకరబాబుని, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. బాస్కరన్‌ని, అధ్యాపకులను, విద్యార్థులను, బోధనేతర సిబ్బందిని కళాశాల వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్, సీఈఓ ఎన్.సాగర్ రాజ్ అభినందించారు.



## బాలరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భాను

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ జెండామాని వీధికి చెందిన కటికం బాలరాజ్ (స్టేట్ బ్యాంక్) ఉద్యోగి ఇటీవల మృతి చెందారు. నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ శుక్రవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట, జీవరత్నం నాయుడు, డిజి ధనపాల్, ఎంఎన్ ధనపాల్, నాయుడు, కటికం నాగార్జున తదితరులు ఉన్నారు.



బ్యాంకు ఉద్యోగి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భాను ప్రకాష్

## రైతులు పట్టుపురుగుల పెంపకం పట్ల ఆసక్తిని పెంచుకోవాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సైంటిస్ట్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రైతులు పట్టుపురుగుల పెంపకం పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సైంటిస్ట్ డాక్టర్ కెపి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెరుమాళ్ళపల్లి రైతు సేవా కేంద్రంలో పట్టుపురుగుల పెంపకంపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో సైంటిస్ట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పట్టుపురుగుల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహించి అధిక రాయితీలను రైతులకు అందిస్తోందని, దీనిని రైతులు వినియోగించుకోవాలన్నారు. పట్టుపురుగుల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అధికారులు రైతులకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శశి ఆనంద రెడ్డి, సిరికల్చర్ జెడి శోభారాణి, ఏవో మోహన్, ఎంపీటీసీ హరి విజయ శేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది దయాకర్, ఈశ్వర్ రెడ్డి, చెంగమ్మ, శరవణ, రైతులు పాల్గొన్నారు.

## బోయకొండలో రాహుకాల అభిషేకాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ చేశారు. అనంతరం దంపతుల సమక్షంలో రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ఏకాంబరం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



### వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో రాహుకాలం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభి షేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తకు ఆర్థిక భరోసా

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పురపాలక సంఘంలోని దివి పాలెం పంచాయితీ గాంధీనగర్, ప్రశాంత్ నగర్ ఏరియాలోని ఇటీవల తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆపరేషన్ చేయించుకుని. మంచం మీద ఉన్న షేక్ అన్వర్ బాషాను. స్థానిక తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు శ్రీపాదం ఉదయకుమార్ అతని యొక్క బీద పరిస్థితిని గురించి. మన గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం కుమార్‌కి తెలియజేయడంతో వెంటనే స్పందించి అతనికి హాస్పటల్ చికిత్స నిమిత్తం 5,000 రూపాయలు తక్షణమే సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సలీం, రఫీ పాల్గొన్నారు.



## ప్రమాద రహిత సమాజమే లక్ష్యం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ప్రమాద రహిత సమాజమే లక్ష్యంగా యువత రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు ఏ. కోటేశ్వరరావు, ఒకటవ పట్టణ ఎస్ఐ శ్రీహరిబాబు అన్నారు. గురువారం సాయంత్రం గూడూరులోని సాధుపేట సెంటర్లో మండల న్యాయ సేవాధికార సంస్థ, ఒకటవ పట్టణ పోలీసులు రోడ్డు భద్రతపై ఆ ప్రాంత యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ట్రిపుల్ రైడింగ్ ప్రమాదకరమన్నారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే జరిమానా విధిస్తామన్నారు. వాహనచోదకులు వాహన ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండి ప్రమాదరహిత సమాజం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ బాబు, సిబ్బంది రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులను అన్నివిధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ వారికి ఆదుకుంటామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కూటమి విజయానికి కృషిచేసిన బ్రాహ్మణ సమాజంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపి బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఏడవ వార్షికోత్సం వేడుకలు శుక్రవారం మిట్టవీధిలోని సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై క్రెడిట్ సొసైటీ మంజూరు చేసిన రుణ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మనులను ఎన్డీఏ ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. బ్రాహ్మణ కార్పోరేషన్ ను మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి భ్రష్టుపట్టించారని ఆరోపించారు. కార్పోరేషన్ భవనానికి కూడా అద్దె చెల్లించ లేదని విమర్శించారు. కార్పోరేషన్లను పెంచి సామాజిక న్యాయం చేస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన చెప్పారు. బ్రాహ్మణ భవన్ ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యేకి వినతిపత్రం బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ప్రతినిధులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి ఇన్చార్జి సుగుణమ్మ, నరసింహ యాదవ్, 32 డివిజన్ కార్పోరేటర్ పొన్నాల చంద్ర, సిఆర్‌కే శేషగిరిరావు, చిత్తరపు హనుమంతురావు, అజయ్ కుమార్, అశోక్, భాగవతుల జయలక్ష్మీ, వెంకట్ పెరుమాల్, భీమాస్ బాలాజీ, భీమాస్ అశోక్, కేఎం బాలాజీ, బ్రాహ్మణ సమాజం నేతలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అభివృద్ధే అజెండాగా అందరం పనిచేద్దాం : ఎమ్మెల్యే నాని

- అభివృద్ధి కోసం వచ్చిన నిధులు వెనుకకు వెళ్లనీయకూడదు
- రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే సీఎం చంద్రబాబు తపన
- రాయలచెరువు అభివృద్ధి స్థిరస్థాయిగా నిలిచిపోయేటట్లు చేద్దాం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అభివృద్ధి అజెండాగా అందరూ కలిసి పనిచేద్దామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. రామచంద్రాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రత్యూష అధ్యక్షతన శుక్రవారం అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో యంయల్ఏ నాని సమీక్ష సమావేశం నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకి నాయకులు, అధికారులు ఘనంగా ఆహ్వానం పలికి సమావేశ మందిరంకి తీసుకొని వెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండల స్థాయి అధికారులను పరిచయం చేసుకుంటూ ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఓటు వేసి గెలిపించిన ఓటరులు సమస్యలు పట్టించుకోకుండా నాయకులు కార్లలో తిరగటం పజ్రాస్వమ్యం అనిపించుకోదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పలు శాఖల నిధులను దారి మళ్ళించారని అలా జరగటం బాధాకరమన్నారు. తుడా నిధులతో ఏర్పాటు చేసిన రక్షక తాగునీటి యంత్రాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా తాగునీటి ట్యాంకులలో ఫ్లోరిన్ పిల్లలను కలిపి యంత్రాలతో వాటి కాయలను పరిశీలించాలని సూచించారు. అభివృద్ధి పనుల కోసం వచ్చే నిధులు వెనక్కి వెళ్ళటం మంచిది కాదని వాటికి తగ్గట్టుగా పనులు చేపట్టి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలు కచ్చితంగా హౌసింగ్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. రైతన్నల కళ్ళలో ఆనందం చూడాలని పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దానికి తగ్గట్టుగా వ్యవసాయ, విద్యుత్ అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు.

**అధికారులపైన ఒత్తిడి ఉండదు:** తాను కూడా మీ కుటుంబ సభ్యుడినేనని, అధికారులైన మీపైన ఎలాంటి ఒత్తిడి ఉండదని అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సి. రామాపురం రాయలచెరువు కట్ట ప్రాంతాలలో గంజాయి అమ్మకాలు ఎక్కువగా సాగుతున్నాయని, వాటిని కట్టడి చేయటానికి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో గట్టి చర్యలు చేపట్టాలన్నారు. శాఖ అధికారులు తమ పరిధిలోని సిబ్బందితో ప్రతివారం సమీక్ష నిర్వహించి నివేదికలు తయారు చేయాలని చెప్పారు.మనమందరం ప్రజా సేవకులం ప్రజల కోసమే పని చేద్దామన్నారు.ప్రతి గ్రామంలో చీకట్లో ఉండకూడదని వీధిలైట్లు మరమ్మతులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ట్రాన్స్కో అధికారులను కోరారు. రాష్ట్రంలోనే అతిపెద్దైన రాయలచెరువు అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేటట్లు చేద్దామన్నారు ఇందుకోసం నిపుణులైన అధికారుల సహాయం తీసుకుంటున్నామని పూర్తి ప్రాజెక్ట్ నివేదిక తొందర్లోనే వస్తుందన్నారు. రెండు ప్రాంతాల రైతులకు ఆమోదయోగ్యంగా రాయల చెరువుకు మహార్దశ తీసుకొస్తామన్నారు. అభివృద్ధికి ఆనవాళ్ళుగా రోడ్లు పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టడానికి చర్యలు ప్రారంభించామని తెలియజేశారు.ఏ అధికారి ఇబ్బంది పడకూడదని ప్రజాసేవ దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. పనిచేయలేని వారు చెబితే పక్క గ్రామాల నుంచి డిప్టేషన్ వేయించుకోవటానికి కూడా వెనకాడ బోమన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు ఉషారాణి, ఆర్డబ్ల్యూఎస్ డి ఇ సూర్య నారాయణ, పంచాయతీరాజ్ డిఇ వేణుమాధవ్, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాజీ ఎంపీపీ కేశవులు నాయుడు, సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, మాజీ వైస్ ఎంపీపీలు నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయకులు సురేష్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీవారాహీ దేవి అలంకరణలో అమ్మవారు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసి ఉన్న శ్రీశక్తి పీఠంలో వారాహీ దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారికి శ్రీశక్తి పీఠ వ్యవస్థాపకులు జగద్గురువులు సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి వారి దివ్య ఆశీస్సులతో, శ్రీవారి ప్రత్యక్ష సమక్షంలో శ్రీ శక్తి పీఠాధీశ్వరి, మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామిని వారి ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ సుగంధ భరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని శ్రీ లక్ష్మీవారాహీ దేవి గా అలంకరించారు. స్వామిని అమ్మవారికి దర్భారు సేవ నిర్వహించారు. మహిళలు సుహాసిని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు, నవరాత్రులలో భాగంగా కళాకారులచే సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు శ్రీ శక్తి పీఠంలో ఘనంగా నిర్వహించారు. నిరంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.



## టీటీడీ హాస్టల్ సీట్లు 200కి పెంచాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి, శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలకు సంబంధించిన విద్యార్థుల హాస్టల్ సీట్లు 200కి పెంచాలని భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు కొండా యుగంధర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం టీటీడీ డీఈవో నాగరాజు నాయుడుకు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి అందజేశారు. హాస్టల్ సీట్లు లభించకపోవడంతో చాలామంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. హాస్టల్ సీట్లు పెంచడం ద్వారా బయట లేకుండా కళాశాల నుంచి నేరుగా హాస్టల్‌కి వెసులుబాటు ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు సీట్లు లభించడంవల్ల వారి తల్లిదండ్రులు కూడా భయాందోళనకు గురికాకుండా ఉంటారని తెలిపారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సీట్లు పెంచి వారి ఉన్నతకు తోడ్పడా లని కోరారు. అనంతరం టిటిడి నూతన డీఈవోగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు నాయుడు ను ఘనంగా సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సుకుమార్‌రెడ్డి, మురళి, బలిజ పోరాట సమితి అధ్యక్షులు నరసింహులు పాల్గొన్నారు.



# గంజాయిరహిత నగరంగా మారుస్తాం

**జీవకోనను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను**

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని గంజాయి వనంగా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ రెడ్డిలు దోచుకున్నారని ఆరోపించారు. నగరంలో గంజాయి విక్రయాలను పూర్తిగా అరికట్టడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 46 నుంచి 49 డివిజన్ల కృతజ్ఞతా సమావేశం సత్యనారాయణపురంలోని నాడార్ కళ్యాణ మండపంలో టిడిపి క్లస్టర్ ఇన్చార్జీ మబ్బు దేవనారాయణ రెడ్డి, జనసేన నాయకులు పొలకల మల్లిఖార్జునుల ఆధ్వర్యంలో జరిగింది. జీవకోనేశ్వర స్వామి దర్శనం తరువాతే ఎన్నికల ప్రచారం మొదలు పెట్టినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గుర్తు చేసుకున్నారు. జీవకోన ప్రజలు ఎన్డీఏ కూటమిని ఆదరించి మెజార్టీ కల్పించారని ఆయన తెలిపారు. గంజాయి సరఫరాకు జీవకోనను కేంద్రంగా మార్చి భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్‌రెడ్డీలు అమ్మకాలు చేశారని ఆరోపించారు. గంజాయి అమ్మకాలు సాగించి అక్రమసంపాదనను తండ్రీ కొడుకులు వెనుకేసుకున్నారని విమర్శించారు. గంజాయి రహిత నగరంగా మార్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. గంజాయి, ఇతర దురఅలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. నిజమైన నేరస్థులను ఎప్పుడైనా విచారణకు పోలీసులు పిలవవచ్చుని కానీ నేరాలతో సంబంధం లేని వారి ఇళ్ళను పోలీసులు తనిఖీ చేసేది మానుకోవాలని సూచించారు. గత ఐదేళ్ళలో ఎన్డీఏ కూటమి నాయకులపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెట్టిన కేసులను రద్దు చేయించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల సాయం తీసుకుంటామని తెలిపారు. అలాగే జీవకోనలో ఇళ్ళపట్టాల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు చెప్పారు. స్లమ్ ఏరియా కింద నిధులు తీసుకొచ్చి జీవకోన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీఎమ్మెల్యే సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, కార్పొరేటర్ అన్నా అనిత, నగర అధ్యక్షా కార్యకర్తలు చిన్న బాబు, మహేష్‌యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, 49వ డివిజన్ అధ్యక్షులు కుమారేమ్మ, ఉపసర్పంచ్ మల్లేశ్వరి, నాగరాజు నాయుడు, శీనుయాదవ్, సుధాకర్, మణి, పైపుల రవి, పురుషోత్తం రెడ్డి, సురేష్, వీరా, బాబు, నరసింహులు పాల్గొన్నారు.





# విద్యకు అత్యున్నత ప్రాధాన్యత : ఎమ్మెల్యే



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** విద్యకు తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చెప్పారు. పెద్దపంజాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన ప్రారంబించారు. పాఠశాల ఏర్పాటుకు సహకరించిన ప్రజా ప్రతినిధులు దాతలను ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల పూర్వ వైభవం ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని, ప్రతి ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు స్థానికంగా ఉండే ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ఆయన అందించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ పురుషోత్తం, ఎంఈఓ-1 గోపాల్ రెడ్డి, ఎంఈఓ-2 తులసి రామ్, పెద్దపంజాణి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవ పిళ్లై ,ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటిసి సుష్మ కీర్తి, సర్పంచ్ అఖిల, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి చెంగారెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, నాగరాజు రెడ్డి, ఆనంద్, క్రిష్ణ రెడ్డి, రవిజెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు ఎమ్మెల్యే పట్టు వస్త్రాల సమర్పణ

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఆషాడ మాసం సందర్బంగా స్వయంభు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం తరపున విజయవాడ కనకదుర్గమ్మ వారికి పవిత్ర సారెను పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ సమర్పించారు. ఏడాదిలో ఆషాడమాసం, దసరా నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా రెండు సార్లు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం నుండి పవిత్ర సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం పవిత్రమైన ఆషాడ మాసంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ దంపతులు కనక దుర్గమ్మ వారికి ఆషాడ సారెను అందజేశారు. ముందుగా కనక దుర్గమ్మ ఆలయం వద్దకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కనకదుర్గమ్మ వారి దర్శనంతరం ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ఆషాడ సారె సమర్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ ఈఓ శేషవస్త్రంతో సత్కరించి అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేసారు. పవిత్రమైన ఆషాఢమాసం సందర్భంగా కనకదుర్గమ్మ ఆలయంలోని మహామండపం 6వ అంతస్తులో అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద సారె సమర్పించారు. పూతలపట్టు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు జనార్ధన్, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ నాయుడు, జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు హరిబాబునాయుడు, ఐరాల మండల క్లస్టర్ ఇంఛార్జ్ మురళి, మాజీ ఎంపీపీ శాంతమ్మ, కాణిపాకం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ... ఇద్దరు మృతి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన నెత్తకుప్పం సమీపంలోని జగనన్న కాలనీ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు నెమళ్లగుంటపల్లి గ్రామానికి చెందిన బోడిరెడ్డి చెంగారెడ్డి తన సొంత పనుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన గోవర్ధన్ ద్విచక్ర వాహనంపై పచ్చికాపలం వెళ్లి తిరిగి తన స్వగ్రామా నికి బయలు దేరాడు. జగనన్న కాలనీ సమీపంలో నెత్తకుప్పం నుంచి వస్తున్న దేవరాజులు ఢీ కొట్టాడు. ప్రమాదంలో గోవర్ధన్ వెనక వైపు కూర్చున్న చెంగా రెడ్డి(46) దేవరాజుల వెనుక కూర్చున్న భరత్ (36)లకు గాయాలయ్యాయి. 108వాహనంలో చెంగారెడ్డి తిరుపతి రుయాకు తరలించగా వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఎన్ఆర్ కమ్మపల్లి గ్రామం నుంచి భారత్ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా

**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అందరు పనిచేయాలి**

**ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు**

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపికై ఢిల్లీ లోక్ సభలో చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి, గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు శుక్రవారం ఎస్ఆర్ పురంలో ఘన స్వాగతం లభించింది. ఎస్ఆర్.పురంలోని టిడిపి కార్యాలయం చేరుకున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులకి జీడీ నెల్లూరు నియోజకవర్గానికి చెందిన తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. జీడి నెల్లూరు టిడిపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, చిత్తూరులో పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడమే కాక అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి తనను గెలిపించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తాను ఆజన్మాంతం రుణపడి ఉంటానన్నారు. అదే సమయంలో తన గెలుపు కోసం కృషిచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు తమ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు టిడిపి కార్యకర్తలు కూటమి నాయకులు చంద్రబాబు గారికి భాసటగా నిలవాలని సూచించారు. వర్గ విభేదాలకు తావు లేకుండా కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ ఖ్యాతిని పెంచాలన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా తానుకూడా పార్టీ క్యాడర్‌కు అందుబాటులో ఉండి, సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు.. అధికారులతో కలిసి పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు. జిల్లాను ప్రతి అంశంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ముఖ్యంగా అన్నదాతల సమస్య లను పరిష్కరించడంలోనూ చిన్నతరహా మధ్యతరహా పరిశ్రమలను ఏర్పా టు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలోనూ విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసి ప్రజలకు సేవలందించే దిశగా తాను కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజన్, రాజశేఖర్ నాయుడు జనసేన పార్టీ ఇన్చార్జి పొన్న యుగంధర్, తలారి రెడ్డప్ప లోకనాథరెడ్డి చంద్రబాబు నాయుడు మాధవ నాయుడు రాజేంద్రన్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## సామాజిక తనిఖీలో రూ.1.17 లక్షల రికవరీకి ఆదేశం-పీడీ



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తనిఖీలో ఒక లక్ష 17 వేల 756 రూపాయలు రికవరీకి పిడి రాజశేఖర్ ఆదేశించారు. వెదురుకుప్పంలో సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం శుక్రవారం జరిగింది. సామాజిక తనిఖీలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి మండలంలో 10 కోట్ల రూపాయలు పనులు చేసినట్లు గణాంకాల ద్వారా తెలియజేశారు. వీటిలో రైతుల మామిడి చెట్లు చనిపోయినవి మరియు ఫార్మా ఫండ్ చేసినవి, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేసిన ఫైన్లు అన్నీ కలిపి ఒక లక్ష 17 వేల,756 రూపాయలు రికవరీ కి ఆదేశించినట్లు పీడీ తెలిపారు. చెట్లు నాటుకోని పక్షంలో రైతుల నుండి వారంలోపు రికవరీకి ఆదేశించారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి గంగాభవాని, ఏపీ డి శోభన్ బాబు, పిఓపిఆర్డి పురుషోత్తం, ఎస్ఆర్పి మల్లికార్జున, ఎస్ టి ఏం లోకేశ్వర్ రెడ్డి, పెన్షన్ వెరిఫికేషన్ రవి, ఏ పి ఎం ఇందు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మంగల్దీప్ కాంపయిన్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** భారతదేశపు ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐటిసి మంగల్దీప్ తమ కొత్త, 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' కాంపైన్ ను ప్రారంభించినట్లు ఐటీసీ మ్యాచెస్ అగరబత్తి బిజినెస్ (ఎంఏబీ) ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కాంపైన్ ను లక్ష్యభరితమైన ప్రేక్షకుల వద్దకు తీసుకువెళ్లడానికి, ఓగిల్వి ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్త యాడ్ ను ఐ టి సి మంగల్దీప్ విడుదల చేసిందన్నారు. మంగళ దీప్ ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఓగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి పాల్గొన్నారు.

## ఉచిత అంబులెన్సు సేవలు




**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం పరిధిలోని ఆర్.కె.వి.బి. పేట గ్రామ పంచాయితీలో నెలవాయి పార్థసారథి రెడ్డి వారి స్నేహితుల సహకారంతో నెలవాయి చక్రధర్ రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత అంబులెన్సు సేవను ఏర్పాటు చేశారు. ఆర్‌కెవిబి పేట గ్రామస్థులు అత్యవసర సమయాల్లో వారి ఇంటి వద్ద ఉన్న అంబులెన్సు ఉచిత సేవని వినియోగించుకోవచ్చు తెలిపారు..

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్లో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తనిఖీలు నిర్వహించారు రైళ్లల్లో అనుమానస్ప దంగా ప్రయాణించే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్లాట్ ఫామ్‌పై ఉన్న ఆకతాయిలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. డీఎస్పీ మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు రైళ్లల్లో గంజాయి అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించామని అలాగే రైల్వే స్టేషన్లో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్నారని, వారిపై నిఘా పెడుతున్నామని తెలిపారు. ఎవరైనా శాంతి భద్రతలకు విగాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిఐలు పాపారావు, రవి కిరణ్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి అరెస్టు... కర్ణాటక మద్యం స్వాధీనం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** శుక్రవారం రాళ్ళబూదుగూరు పోలీసులు బృందం గెసికపల్లి కుప్పం రాష్ట్ర రహదారిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చిన్నకర్లగట్ట గ్రామానికి చెందిన గోవిందరాజులు కర్ణాటక రాష్ట్రం నుండీ అక్రమం గా తరలిస్తున్న 15 లీటర్ల టేట్రా ప్యాకెట్ల కర్ణాటక మధ్యాన్ని పట్టుకున్నారు, కర్ణాటక మధ్యాన్ని తరలిస్తున్న గోవిందరాజుల ను అదుపులోకి తీసుకుని తన వద్ద నుండీ కర్ణాటక మధ్యాన్ని స్వాదీనం చేసుకొని అతనిపై ఎక్సైజ్ కేసు నమోదుచేసి రిమాండు కు తరలించినట్లు రాళ్ళబూదుగూరు ఎస్సై నరేష్ తెలిపారు. ఎవరైనా ఇతర రాష్ట్రాల నుండి మధ్యాన్ని గాని వేరే ఇతర మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలను గాని అక్రమంగా మన రాష్ట్రం లోకి తరలిస్తే లేదా గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై నరేష్ తెలిపారు. ఎవరైనా గ్రామాలలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారి గురించి పోలీస్ స్టేషన్లో ధైర్యంగా నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 10 నిమిషాలలో నిత్యావసర వస్తువులు డెలివరీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రజలు కోరుకున్న నిత్యవసర వస్తువులను 10 నిమిషాల డెలివరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు బిగ్ బాస్కెట్ బిజినెస్ హెడ్ బిజినెస్ హెడ్ విజయ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బాస్కెట్ డెలివరీ సదుపాయాన్ని తిరుపతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు, ఆహార పదార్థాలు వంటి పదివేలకు పైగా వస్తువులను కేవలం పది నిమిషాలలో కస్టమర్లకు డెలివరీ చేసే సౌకర్యం కల్పించామన్నారు. ఈ సేవలు పొందేందుకు కస్టమర్‌లు ప్లేస్టోర్, యాప్ స్టోర్ నుండి బిగ్ బాస్కెట్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకొని సేవలను పొందచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సంక్షేమ పథకాలు అందించడం చంద్రబాబుకే సాధ్యం

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్**



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలోనూ, ప్రజలకు అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపే ఎన్నికల మునుపు ప్రజలకు అందిస్తానన్న సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉన్న సంక్షేమ పథకాలను అత్యంత వేగంగా అమలు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమైందని అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి 3000 రూపాయల పెన్షన్ అందిస్తానని ఎన్నికల మునుపు ఇచ్చిన హామీలు భాగంగా ఐదు సంవత్సరాలకు గాను 2000 రూపాయల గా ఉన్న పెన్షన్లను ప్రతి సంవత్సరం 250 రూపాయలను పెంచుతూ 1000 రూపాయలు మొత్తాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అదే నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేస్తూ 4000 రూపాయల ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ ను అందించడం జరిగిందన్నారు. ఇసుక ద్వారా గత వైకాపా ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయలను తమ అనుచర గణానికి పంచి పెట్టడంతో పాటు ఇతర రాష్ట్రాలకు ఇసుకను ఎగుమతి చేసిందని, ప్రస్తుతం టిడిపి ఓటమి ప్రభుత్వం జీవో నెంబర్ 43 విడుదల చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక పాలసీను అమలు చేసిందన్నారు. ఇసుక పాలసీ దుర్వినియోగం కాకుండా ఉండటం కోసం చైర్మన్గా జిల్లా కలెక్టర్ లను సభ్యులుగా జాయింట్ కలెక్టర్ ఎస్పీలను నియమించడం జరిగిందన్నారు.

# పీజీ విద్యార్థులకు ముగిసిన బ్రిడ్జి కోర్సు



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో ఈనెల 7 నుంచి 12 వరకు ఆరు రోజులు పాటు నిర్వహించిన పీజీ విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు శుక్రవారం రంజాన్ ముఖర్జీ ఆల్టోరియంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఈ సేతు పాఠ్యక్రమం ద్వారా విద్యార్థులకు 15 పైగా వివిధ శాస్త్రాల్లో ఉన్న విషయాలను దానికి సంబంధించిన ముఖ్య అంశాలను విద్యార్థులకు బోధించడం జరిగిందని తెలియజేశారు. సారస్వతాతిథి విశ్వవిద్యాలయం ప్రొక్టార్ ప్రొ.సత్యనారాయణ ఆచార్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో ఈ సేతు పాఠ్యక్రమం ద్వారా సంస్కృత శాస్త్రాల జ్ఞానాన్ని ఈ వారం రోజులపాటు ఈ కోర్స్ ద్వారా అందించడం జరిగిందని వివరించారు. కొత్తగా సంస్కృత పరిచయం లేని విద్యార్థులకి ఈ పాఠ్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. బ్రిడ్జి కోర్స్ కోఆర్డినేటర్ ప్రొ.సిరంగనాథన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా నూతనంగా ప్రవేశించిన విద్యార్థులు ఎవరైతే ఉన్నారో, వారికి సంస్కృతంలో 15 పైగా ఉన్న శాస్త్రీయాంశాలను ప్రాథమిక పరిచయంగా ఈ బ్రిడ్జ్ కోర్స్ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కోఆర్డినేటర్ డా.యశస్వి, నూతనంగా ప్రవేశించినటువంటి 100 మందికిపైగా విద్యార్థులు పాల్గొని పాఠ్యాంశాలను అధ్యయనం చేశారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిన టీడీపీ నేతలు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బండతిప్పనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్టూడెంట్ కిట్ ను తెలుగుదేశం పార్టీ నేతలు విద్యార్థిని



విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచిగా చదవాలని వారి కుటుంబాలకి గ్రామానికి దేశానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు. పాఠశాలకు కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని కాబట్టి విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మని, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బసవరాజు, మాజీ కో ఆప్షన్ వార్డు సభ్యులు వాజిత్, యువత అధ్యక్షుడు అప్పి, మాజీ వార్డు సభ్యులు రాజప్ప, బూత్ కన్వీనర్ విజయ్ కుమార్, బుజ్జి పాఠశాల ఉపాధ్యాయ బృందం, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకి ఆర్థిక సహాయం

**- ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి సిబ్బంది కోరిక మేరకు కళాశాలకి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ చెక్కు రూపంలో అందజేశారు. ఈ నిధులతో కళాశాల గేటు ముందు పశువుల ప్రవేశించకుండా క్యాటిల్ గాడ్ నీ ఏర్పరచునున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2015 సంవత్సరంలో కళాశాల పెద్ద గుంటతో కూడుకొని దుర్గంధమైనదిగా ఉన్నది అని ఆనాడు మంత్రిగా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ సూచన మేరకు ఎంజీఎం గ్రూప్ అధినేత గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు స్టోన్ క్రషర్స్



ప్రభుత్వ కళాశాలకి ఆర్థిక సహాయం చేస్తున్న ఎంజీఎం అధినేత

యజమానులతో మాట్లాడి టిప్పర్లతో సుమారు పది లక్షల రూపాయలు విలువగల క్రషర్లు దగ్గర ఉన్న వేస్ట్ మట్టితో కళాశాల ప్రాంగణమును చదునైన ప్రాంతంగా చేసే దానికి దోహదపడ్డారని కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల రెడ్డి తెలియజేశారు. ఎంజీఎం గ్రూప్ వారిని సంప్రదించిన వెంటనే కాటిల్‌గాడ్‌కి ఆర్థికంగా సహాయం అందించినందుకు ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఏ సహాయం అర్థించిన కాదనకుండా ప్రోత్సహించే ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా శ్రీకాళహస్తి అభివృద్ధికి దోహదమైన మరియు శ్రీకాళహస్తిలో అత్యాధునికమైన వసతులతో నిర్మించిన ఎంజీఎం హాస్పిటల్స్, మరియు స్కూల్స్, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారినీ ప్రతిరోజు దర్శించే యాత్రికులకు వసతి సదుపాయాలను కూడా అందుబాటులో తెచ్చినందుకు ఎంజీఎం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 400 మంది విద్యార్థులతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రమశిక్షణయుతంగా నడుపుతున్నామని ప్రతి సంవత్సరం చదువుకునే వారి సంఖ్య పెరిగిందని ఈ ప్రాంగణానికి ఆనుకుని ఉన్న అన్న క్యాంటీన్ కూడా ప్రారంభమవుతున్న దృష్ట్యా పేద విద్యార్థులకు భోజన వసతి కూడా ఉందని తెలియజేశారు. ఎప్పుడు ఏ సహాయమును అర్థించిన కాదనకుండా ప్రోత్సహించే ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పాడి ఆవులు గర్భకోశ వ్యాధి నివారణ కార్యక్రమం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం వి.వి.పురం పంచాయతీ పెద్ద కొండపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పాడి ఆవులకు గర్భకోసక వ్యాధి నివారణ అవ గాహన కార్యక్రమం ఏడి రూప సుందరి ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం పాడి రైతులకు గర్భకోశ వ్యాధి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలి అని పలు సూచనలు పాడి రైతులకు చేశారు.




అనంతరం పాడి రైతులకు 20వేల రూపాయలు విలువ చేసే మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారిని డాక్టర్ శ్రీవిద్య విఎఎస్ పశుసంవర్ధక శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈశ్వర్ ప్రకాష్ పుట్టిన రోజు వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి జోష్ ప్రాపర్టీస్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ జన్మదిన వేడుకలు శుక్రవారం తిరుపతి చెన్నారెడ్డి కాలనీ లోని వినాయక స్వామి ఆల యం వద్ద ఆయన అభిమాను లు మిత్రులు స్నేహితులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. దుశ్శాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు బ్రదర్స్, దిలీప్ ఈశ్వర్, నవీన్, మహేష్, సతీష్, భాస్కర్, తేజ, కాణిపాకం రాజేష్. పాల్గొన్నారు.



## లోటస్ డిజైనర్ ఫ్యాషన్ షో"లో ప్రదర్శన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బి ఒకేషనల్ ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థినిలు వారి ఫైనల్ ఇయర్ ప్రాజెక్టు లో భాగంగా వారు డిజైన్ చేసిన దుస్తులను మోడల్స్‌కు వేసి "లోటస్ డిజైనర్ ఫ్యాషన్ షో" లో ప్రదర్శన శుక్రవారం ప్రదర్శన చేశారు. ఈ కార్యక్ర మంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఎన్ రజని, హోమ్ సైన్స్ ఆ విభాగాధిపతి డాక్టర్ బిందు, దేవి హబీబ్, ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్కిడ్ హోటల్, తిరుపతి, వరగానీ స్టూడియోస్, బ్లెస్సీ డిజైనర్ స్టూడియోస్, లేఖ పింక్ పాలెట్ వారు స్పాన్సర్స్‌గా వ్యవహరించారు.



## ప్లాస్టిక్ సంచులు వినియోగం ప్రమాదకరం

### ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వీరయ్య

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ సంచులు వినియోగం ప్రమాధకరమని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వీరయ్య అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం ఎన్ సిసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ పలుచగా వున్న ప్లాస్టిక్ సంచులు త్వరగా భూమిలో కలిసిపోకుండా భూ, జల కాలుష్యానికి కారణం అవుతున్నాయన్నారు. అందువల్ల పశువులు,జంతువులు, పక్షులు, జలజీవులు మృత్యువాత పడుతున్నాయని ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వీరయ్య అన్నారు. అందువల్ల ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని సూచించారు. అనంతరం ఎన్ సి సి క్యాడేట్లు పుత్తూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి అధికారి డాక్టర్ ఎం. శ్రీనివాసులు, డాక్టర్ వి. వాసవి, డాక్టర్ జి. గంగయ్య, డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ సురేష్ బాబు, ఎన్ సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా శ్రీకాళహస్తి ధర్మరాజుల స్వామి మహోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం అనుసంధానమైన శ్రీద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శు క్రవారం ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంకురార్పణ పూజలతోప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు చేపట్టారు. అనంతరం భక్తుల గోవింద నామ స్మరణ నడుమ ధ్వజా హరోహణం నేడు వేదపండితుల వేదమంత్రోచ్చారణల మధ్య





ధ్వజారోహనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజస్థంభంపై ధ్వజాన్ని ఎగురవేశారు. సకలదేవతలను, అష్టదిక్పాలకులను,సప్తమూర్తులను, రుషిగణాన్ని, సకల ప్రాణకోటిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ నేడు ధ్వజారోహణం నిర్వహించారు, నేటి నుంచి ఈనెల 24వ తేదీ వరకు ద్రౌపదీ సమేత ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో తెలియజేశారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కావడంతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆలయ అలంకారం మండపంలో స్వామి అమ్మవార్లను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, స్వామి అమ్మవార్లను భక్తుల దర్శనార్థం నాలుగు మాడవీధులలో తీసుకొని రాగా భక్తులు అడుగడుగున స్వామి అమ్మవాలను దర్శించుకుంటూ కర్పూర హారతులు నిరా జనాలు ఇస్తూ స్వామి అమ్మల కృపకు పాత్రుల య్యారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు వేద వ ం డ తే ు ల ు పాల్గొన్నారు.





## పరిష్కరించుకోవలసిన సమస్యలపై సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పరిష్కరించుకోవలసిన అవసరం వచ్చిందని ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ కార్యదర్శి బి ఎస్ బాబు అన్నారు. శుక్రవారం వాకాడు ఇరిగేషన్ అతిథి గృహంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావే శానికి వాకాడు డిపో ఎన్ఎంయుకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు కార్మికులు పాల్గొన్నారు. ఈసమావేశానికి సభాధ్యక్షులుగా పి.చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది. రీజన్ కార్యదర్శి బి.ఎస్.బాబు మాట్లాడుతూ రీజినల్ పరిధిలోని డిపోలో ఉన్నటువంటి సమస్యలపై పలు అంశాలను చరించారు. ముఖ్యంగా వాకాడు డిపోలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడును కూడా కలిసి డిపోలో ఉన్నటువంటి సమస్య లు ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు, డిపో లోనీ కొత్తగా బస్సులును కూడా పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికులకు మెరుగైన వసతులు కల్పిస్తామని, రావాల్సినటువంటి అలవెన్స్ లను వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఆర్టీసీ బస్సులో స్త్రీలను ఉచితంగా తిరిగే విధంగా చర్యలు తీసుకున్నారని, ప్రభుత్వా నికి అండగా మనమంతా కలిసి పని చేయా లన్నారు. కార్మికులు పలు సమస్యలను ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శుల నాయకులు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య, నెల్లూరు ఉమ్మడి జోనల్ అధ్యక్షులు డివిఆర్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఎస్ జె పెరుమాళ్, జిల్లా ఉపాధ్యక్షులు గుణశేఖర్, కే సుధాకర్ రావు, రీజనల్ అసిస్టెంట్ సెక్రెటరీ ఆర్ముగం, జిల్లా జాయింట్ సెక్రెటరీ సురేష్, భాస్కరయ్య, రఘురామయ్య, సుబ్రహ్మణ్యం గ్యారేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాకాడు డిపో నాయకులు రీజినల్ నాయకులకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

